www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 30, జూలై 2024 పేజీలు: 04




# మున్సిపల్ టెండర్ల నిర్వహణలో ఇష్టారాజ్యం

- అధికార పార్టీ నేతలకు, కౌన్సిలర్లకే చుక్కలు చూపిస్తున్న చైర్మన్..
- నాలుగు నెలల్లోనే చైర్మన్‌పై పెరిగిన వ్యతిరేకత

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మునిసిపాలిటీ టెండర్ల నిర్వహణలో అయోమయం నెలకొంది. ఉదయం టెండర్ సాయంత్రానికి రద్దు అనే రీతిలో కౌన్సిల్ కొన సాగుతోంది. అధికార పార్టీ కౌన్సిలర్లు, ఆ పార్టీ నేతలకే చైర్మన్ పుట్టపాకల మహేష్ చుక్కలు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. గత బిఆర్ఎస్ మునిసిపల్ ల్ చైర్మన్ ఏకపక్షంగా, యిస్టారీతిగా వ్యవహరించడంతో ఆనాటి కౌన్సిలర్లు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో మునిసిపల్ పీఠాన్ని మార్చి 14వ తేదీన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో కొత్త పాలకవర్గ చైర్మన్ సమన్వయంతో, సఖ్యతతో ముందుకు వెళ్తారని అందరూ కానీ అందుకు భిన్నంగా తానే సుప్రీం అన్నట్లు వ్యవహరిస్తుండడంతో చైర్మన్ గా ఎన్నికైన నాలుగు నెలల్లోనే చైర్మన్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చైర్మన్ గా ఎన్నికైన తొలి పది రోజుల్లోనే పాలక సభ్యులు లేకుండా వైస్ చైర్మన్ కు కూడా మొక్కుబడి సమాచారంతో ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించిన మిగతా 2లో..







# ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం

- నిలిచిన బ్రిడ్జి పనులు
- ఏండ్లు గడుస్తున్నా.. పూర్తికాని వైనం..
- కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలి
- లైసెన్సు రద్దు చేయాలి..
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్

2లో..

## అయ్యా ఎమ్మెల్యే సార్.. వార్డెన్‌ను సస్పెండ్ చేయండి..

# నేటి ఫోకస్ న్యూస్ కథనానికి స్పందన

ఫోకస్ న్యూస్ ఎఫెక్ట్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జులై 29:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలపై ఆదివారం "అయ్యా ఎమ్మెల్యే సార్.. వార్డెన్ ను సస్పెండ్ చేయండి"... అనే కథనం నేటి ఫోకస్ న్యూస్ దినపత్రికలో ప్రచురితం కావడం పట్ల తక్షణమే స్పందించిన వార్డెన్ సోమవారం హాస్టల్ పరిసర ప్రాంతాలంతా శరవేగంగా పరిశుభ్రంగా ఉంచడం మిగతా 2లో..







# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జులై 29:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు. తాను కాంగ్రెస్‌లోకి వెళుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసాకు దిక్కులేదని, అందరికీ రుణమాఫీ జరగలేదన్నారు. ఆసరా పింఛన్లను పెంచడంలో విఫలమైందన్నారు. సీఎంతో సహా మంత్రులు స్కాంలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని సూచించారు.



# శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేత

- వరద ఉధృతి పెరగడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన అధికారులు
- తండోపతండాలుగా డ్యాం అందాలను తిలకించేందుకు తరలివచ్చిన పర్యాటకులు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జులై 29:

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం డ్యాం నిండుకుండల మారడంతో డ్యాం అధికారులు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలం డ్యాం మూడు గేట్లను వెతికి దిగువ ప్రాంతానికి ఆయన నాగార్జునసాగర్ కు నీటిని పంపించడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. మూడు గేట్లు తెరవడంతో డ్యాం దగ్గర 10 అడుగుల మేర డ్యాం గేట్లను ఎత్తి వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. డ్యాం పరిసర ప్రాంతాలు మొత్తం పర్యాటకులు, భక్తులతో కిటకిటలాడింది. శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేయడం పట్ల డ్యాం అందాలను తిలకిస్తూ భక్తులు, పర్యాటకులు మంత్రముక్తులు అయ్యారు. నీటి వృద్ధితి పెరగడం ఎక్కువైతే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. శ్రీశైలం డ్యాం నీటి నిలువ 885 ఫీట్లు ఉండగా ప్రస్తుతం 880 ఫీట్లు మేర వరద నీరు వచ్చి చేరడంతో మూడు గేట్లు ఎత్తివేయడం జరిగిందన్నారు. సోమవారం రాత్రి 9 గంటల వరకు 4,51,080 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని అధికారులు తెలిపారు.

# మునిసిపల్ టెండర్ల నిర్వహణలో ఇష్టారాజ్యం..

(మొదటిపేజీ తరువాయి..)

రోజే చైర్మన్ మొండివైఖరి బయటపడిందని పలువురు కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు సొంత పార్టీలోని కౌన్సిలర్లకు, వైస్ చైర్మన్ కు సమాచారం ఇవ్వకుండా సమావేశ తేదీలను ఖరారు చేయడం, వాయిదా వేయడం చేస్తుండడంతో ఇదేంటని సభ్యులు నివ్వెర అధికార పార్టీ ఫ్లెక్సీలను ఉంచాలని పార్టీ పట్టణ నాయకులు కోరితే సమాచారం ఇచ్చిన ఇబ్బందిపై రుస రుసలాడి విధులు మార్పు చేయడంతో అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. అప్పటి రాజకీయ కోణంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కౌన్సిలర్ల నుండి ఎమ్మెల్యే వరకు ఎన్ని విమర్శలు వచ్చినా ముందుకెళ్తే ప్రస్తుతం రాజకీయంగా తమకే నష్టం కలుగుతోందని పలువురు మదన పడుతున్నారు. కౌన్సిలర్ల నుంచి ఎమ్మెల్యే వరకు చైర్మన్ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఎమ్మెల్యేకు అత్యంత దగ్గరగా ఉండే సన్నిహిత వర్గాలు బాహటంగా పేర్కొంటున్నాయి. ఇటీవల మునిసిపాలిటీకి ఆదాయం సమకూరే చికెన్ వేస్టేజీ, జంతు వదశాల, పశువుల సంత, టై బజార్ లకు వేలం పాటలను వేసి తనకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు సమాచారం బయటికి పొక్కకుండా లో లోపల టెండర్లు నిర్వహించడం ఆ తర్వాత కొన్ని గంటల్లోనే వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో మునిసిపాలిటీ యంత్రాంగం పట్ల ప్రజల్లో చులకన భావన నెలకొంటోంది.



లో లోపల కుమ్మక్కు ఒప్పందాలు కుదుర్చుకున్నందుకే చైర్మన్ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని కొందరు కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు. ఈనెల 10వ తేదీ వరకు చికెన్ వేస్టేజీ టెండర్ కు దరఖాస్తు చేసుకునేందుకు మునిసిపాలిటీ పట్టణమంతా పబ్లిసిటీ చేసి దరఖాస్తులు ఆహ్వానించింది. పదవ తేదీన ఉదయం 11 గంటలకు అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ తన అనుచరుడు చికెన్ వేస్టేజీకి దరఖాస్తు చేసుకుంటారని చైర్మన్ ను కోరగా దరఖాస్తు మాత్రం ఇవ్వనంటే ఇవ్వనని చైర్మన్ తెగేసి చెప్పడంతో పాటుగా ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇవ్వొద్దని చెప్పాడని గదమాయించి వ్యాఖ్యానించడంతో సదరు కౌన్సిలర్ నేరుగా కమిషనర్ ను కలిసి దరఖాస్తు ఫామ్ తీసుకున్నట్లు తెలుస్తోంది. చివరకు కమిషనర్ తోను ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఇవ్వొద్దని చెప్పాడని చెప్పించడంతో చైర్మన్ ద్వంద్వ వైఖరి ఏంటో ఇట్టే అర్థమవుతుంది. దీంతో పాటుగా ఇటీవల మున్సిపల్ వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు అంతర్గతంగా చైర్మన్ వైఖరిని తూర్పార పట్టడంతో పలువురు కౌన్సిలర్ల ద్వారా రాయబారం కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు చేసినట్లు ప్రచారం సాగుతోంది.




# అయ్యా ఎమ్మెల్యే సార్.. వార్డెన్ సస్పెండ్ చేయండి.. కథనానికి స్పందన

(మొదటిపేజీ తరువాయి..)

జరిగింది. మంచినీటి సమస్య, హాస్టల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యాలు, బాత్రూం, టైలర్స్ లను శుభ్రంగా చేయడం జరిగింది. ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడం పట్ల వార్డెన్ హుటాహుటిన సోమవారం తెల్లవారుజామున వచ్చి శరవేగంగా పనులు చేపట్టడం జరిగింది. నేటి ఫోకస్ న్యూస్ దినపత్రికలో ప్రచురితం కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ పరిశుభ్రంగా ఉంచడం వల్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జులై 29:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తంగడపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నర్సిములు మాట్లాడుతూ... తంగడపల్లిలో సుమారు రెండు సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం అరకొర గా జరుగుతుందని,2 కోట్ల 75 లక్షల రూపాయలు బ్రిడ్జి కొరకు శాంక్షన్ అయ్యాయని, 2.75 కోట్ల వ్యాయంతో నిర్మాణమవుతున్నటువంటి బ్రిడ్జ్ ఎందుకు అసంపూర్తిగా ఉందని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు జేబులు నింపుకొని ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పన్నులతో ప్రభుత్వాలు బడ్జెట్ పెడుతున్నాయని,ప్రజల డబ్బులో భాగంగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, ప్రజల డబ్బులు కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లడం సరైనది కాదని అన్నారు. వర్షాకాలంలో ఈ వాగు రావడం వలన ఊరి నుండి బయటికి నుండి ఊరిలోకి రానటువంటి పరిస్థితులు ఉంటాయని,వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు అసౌకర్యంగా ఉందని,వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జ్ నిర్మాణం కానటువంటి పరిస్థితులు ఉండడంతో నిన్న రాత్రి బ్రిడ్జి పక్కన ఉన్నటువంటి రోడ్డు గుండా వెల్తున్న కారు రోడ్డుపక్క గుంతలో కూరుకుపోయిందన్నారు. 2 సంవత్సరాలుగా ఈ చిన్న బ్రిడ్జ్ నిర్మానించకపోవడం ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని, కాంట్రాక్టర్‌తో ఆర్అండ్‌బి అధికారులు కుమ్మక్కై ఆమ్యామ్యాలకు ఆశపడి పనులు నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందారన్నారు. ఆర్అండ్‌బి అధికారులు చొరవ చూపి బ్రిడ్జ్ పక్కన ఉన్న రోడ్డుని నిర్మించాలని, బ్రిడ్జిని పూర్తి చేయాలని లేనిచో ఆర్అండ్‌బి కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. యేషోభు,జిల్లా నాయకులు జే.ఆంజనేయులు గ్రామ ప్రజలు సంతు రెడ్డి,రాములు,బసవయ్య, శివ, ప్రభాకర్ రెడ్డి,భరత్ లక్ష్మయ్య,సంగ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు డా. రామకృష్ణ

ఒక న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై:29

విద్యా మరియు సామాజిక సేవా రంగాలలో సేవలకు గాను,జాతీయ విశ్వ విఖ్యాత కీర్తి పురస్కారమైన మహా మయూర పురస్కారం 2024 ను,సదాశివపేట మండల నిజాంపూర్(కె)ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్. రామకృష్ణ. పోట్రు ఆదివారం.28మే 2024 రాత్రి త్యాగరాజు గానసభ హైదరాబాదులో గోసంరక్షణ సమితి చైర్మన్ ఆకుల విద్యాసాగర్ గురూజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా.రామకృష్ణ ఈ జాతీయ పురస్కారంను దైవజ్ఞ శర్మ,హంస నందిని,రవిబాబు చేతుల మీదుగా అందుకున్నారు.రామకృష్ణ మాట్లాడుతూ పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, పురస్కారం ఇచ్చి గౌరవించిన విశ్వ విఖ్యాత కీర్తి పురస్కార కమిటీ వారికి మరియు నిర్వాహకులకు కృత్జ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వన మూలికల నిపుణులు చీమల కోటేశ్వరి ,దైవజ్ఞ శర్మ, పర్యావరణవేత్త రవిబాబు, విశ్వహిందూ పరిషత్



చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా,ప్రముఖ కవి, రచయిత, దూడపాక. శ్రీధర్,రేవతి, పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం అందుకున్న డాక్టర్ రామకృష్ణ ను మండల విద్యాధికారి శంకర్,నోడల్ అధికారి సుధాకర్,నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, పి.ఆర్.టి.యు సంగారెడ్డి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ ,మదన్ గోపాల్,సదాశివపేట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు నారాయణరావు, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, బంధుమిత్రులు స్నేహితులు అభినందించారు.



# టిజిపిపిఏ జిల్లా, మండల కమిటీ సమావేశం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి ఖమ్మం బ్యూరో,మాగి ముఖేష్ జులై 29:

ఖమ్మం జిల్లా లో అన్ని మండలాల టి జి పి ఏ కమిటీలను ఆగస్టు నెలమొదటీ వారము లోపల పూర్తి చేయాలనీ ఇప్పటికే పూర్తి చేసుకున్న కమిటీలు వారి మండలాల పరిధిలో గురుకులాల్లో వున్న సమస్యల మీద దృష్టి సారించాలని అలాగే ఆయా మండలాల పరిధి వున్న జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని అనుకున్న సమయానికి కమిటీలు పూర్తి చెసెవిదంగా భాద్యత తిసుకొవాలని జిల్లా లో అన్నీ గురుకులాలకు ఆగస్టు నెల రెండవ శనివారం పేరెంట్స్ కమిటీలు వేసే అవకాశం వుంది కనుక మన పేరెంట్స్ నుండి భాద్యత కలిగిన వారిని చూసి యెన్నుకునెలా చూడాలని తెలియ జెసినారు.గురుకులాలకు పేరెంట్స్ కమిటీలు ప్రాణ వాయువు లాంటి వని ఏ గురుకులాల్లో పేరెంట్స్ కమిటీలు పటిష్టం గా వుంటాయొ భాద్యతగా వుంటాయొ ఆ గురుకులాలు సమస్యలకు దూరంగా వుంటుంది అని ఆవిదంగా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి గురుకులం లో పిల్లలకు నాన్యమైన విద్య వైద్యం పౌస్తికాహారమ్ పరిశుభ్రమైన పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం వుండేలా చూసుకోవాలి అని వర్షాకాలంసీజనల్ వ్యాదులు ప్రబల కుండ పరిసరాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలి.అని యెక్కడైనా సమస్యలు వచ్చి నష్టం జరిగిన తరువాత తరువాత స్పందించే కంటే రాకుడా ముందె జాగ్రత్త గా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రాష్ట్ర ఉపాద్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టి బాబూ వీర స్వామి వరకాల విజయ కుమారి జిల్లా టీజీపీఏ కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల,పొతుల సుదర్శన్ జిల్లా టి జి పి ఏ కమిటీ జాయింట్ సెక్రెటరీ లు చప్పిడి అనూష వెంకట్రావు,లక్ష్మి ప్రసన్న టి జి పి ఏ ఖమ్మం జిల్లా కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్

జిల్లా కమిటీ సభ్యులు సురబి మధు , చందూ ,వర్మ ,చప్పడి వెంకట్రావు , కోటేశ్వరరావు , బానోతు సైదులు , వెంకట్ ,మిమిక్రీ సుధాకర్ , మరియు అన్నీ మండల కమిటీ ల అద్యక్ష కార్యదర్శులు బాబురావు రవి దర్శి కిరణ్ వెంకట్ కమిటీ సభ్యులు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్ఐ మధుబాబు

**-పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన బాధితుడు**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జులై 29:




బోనకల్,నేడు సెల్ ఫోన్ అనేది మన జీవితంలో భాగమయింది. అలాంటి సెల్ ఫోను పోగొట్టుకుంటే మనకు కావలసిన వారి ఫోన్ నెంబర్లతో పాటు, అందులో నిక్షిత్తమై ఉన్న మధుర జ్ఞాపకాలు కూడా పోగొట్టుకుంటాం. అలా సెల్ ఫోన్ పోగొట్టుకొని బాధపడే వారి కోసం తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో కొత్త యాప్ ని క్రియేట్ చేసి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన ప్రజా ప్రతిభ పత్రిక రిపోర్టర్ భూక్య శీను కుమారుడు హైదరాబాదులోని సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ చదువుతున్నాడు. ఈ తరుణంలో ఈనెల జూలై 16వ తారీఖున పరీక్ష రాసే సమయంలో పరీక్ష కేంద్రం బయట తన బ్యాగులో సెల్ఫోన్ పెట్టి పరీక్ష రాయుటకు వెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వచ్చే సమయానికి బ్యాగులో ఉన్న సెల్ ఫోన్ చోరీకి గురైంది. దీనిపై అదే రోజు సాయంత్రం స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐఈఆర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి సోమవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్సై మధుబాబు అన్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా మీ సేవ లో చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. సెల్ఫోన్ పోగొట్టుకున్న 14 రోజులకు పోలీసులు చాకచక్యంగా ట్రేస్ చేసి బాధితుడికి సెల్ఫోన్ అప్పగించి శభాష్ బోనకల్ పోలీసు అని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబ, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, కానిస్టేబుల్ రాణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ మోడాల చంద్రశేఖర్ కు డాక్టరేట్ ప్రదానం

**-హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మోడాల చంద్రశేఖర్ కు జిహెచ్ పి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. సోమవారం ఢిల్లీ ప్రగతి విహార్ సత్యసాయి ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్ ల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు 34 ఏళ్లుగా రాష్ట్రస్థాయిలో సీనియర్ పరిశోధన పాత్రికేయ, ధ్యాన సైన్స్ వ్యక్తిత్వ వికాస నిపుణులుగా సేవలు అందించడంతో ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ యునైటెడ్ నేషన్ ఫౌండర్ డాక్టర్ పి. రవీందర్, చెన్నై సైబర్ క్రైమ్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తంగరాజు, ఎం ఏ ఐ జనరల్ సెక్రటరీ డాక్టర్ విపున్ గౌర్, జి హెచ్ పి యు తమిళనాడు పాండిచ్చేరి రీజియన్ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ వల్లార్ మతి, శభాస్ షా, నామినేషన్ కమిటీ మెంబర్ బొడుసు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రెండో వార్డులో బోర్ వెల్ పనులు ప్రారంభం

### రెండవ వార్డు సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా: శాంసన్ రాజు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 29:

రెండో వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు అన్నారు. సోమవారం 2వ వార్డు అన్నానగర్ లో గత 20 రోజుల క్రితం బోర్వెల్ చెడిపోవడంతో బోర్ వాటర్ లేక బస్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు తెలుపగా, సంబంధిత



కంటోన్మెంట్ బోర్డ్ ఎలక్ట్రికల్ బోర్వెల్ అధికారులు చెప్పిన వెంటనే స్పందించి, సోమవారం మరమ్మత్తులు చేశారు. బస్తి ప్రజలు ఎమ్మెల్యే గణేష్ కు మరియు శ్యామ్ సాన్ రాజు కు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నా నగర్ మురళి, బెల్లం మహేందర్, సంద్రపాటి నాగరాజ్, దాసరి కాంతయ్య, పండు, నర్సింగ్, వాటర్ వెంకటయ్య, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ జ్వరం తో ఇంటర్ విద్యార్థి మృతి

మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్) జూలై 29 :

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం సూరారం గ్రామానికి చెందిన కుమ్మరి నిఖిల్ (17) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న నిఖిల్ డెంగ్యూ విష జ్వరంతో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాదులో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న క్రమంలో గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా బంధువులు ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరీక్షించి డెంగ్యూ జ్వరమని, నిర్ధారించారు. అంతలోనే ప్లేట్ లెట్స్ తగ్గిపోవడంతో తీవ్ర అస్వస్థకు గురై చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మంచితనానికి మారుపేరుగా నిలిచిన నిఖిల్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. నిఖిల్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



# రైతు రుణమాఫీ పై సిపిఎం హర్షం

### పట్టణ కార్యదర్శి వినోద

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై :29

సంగారెడ్డి జిల్లా రాజపేట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మొదటి విడుతగా 1 లక్షా ,2 విడత అనగా ఈనెల 31 కల్లా ఒక లక్ష 50 వేల రూపాలు మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడం దాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి పి వినోద స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది కాకుండా మిగతా ఆరు హామీలను కూడా తొందర్లోనే ప్రభుత్వం అమలు చేసి తన మాట నిలబెట్టుకొని ప్రజల మన్నను పొందాలని సిపిఐ వారికి మనవి చేస్తుంది .అలాగే గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు .అది కూడా తొందర్లోనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు రెండు లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్ ) జులై 29:

హవేలీ ఘనపూర్ మండలము బురుగుపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త మెరబోయిన వెంకటేష్ ఇటీవల కాలంలో హార్వెస్టర్ ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా కోల్పోవడంతో వెంకటేష్ కాలు శస్రచికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అక్షరాల రెండు లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సహాయం కింద అందించారు, దీనితోపాటు కృత్రిమకాల చికిత్స కోసం తన యొక్క సహా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వారి కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటానని ఈ సందర్భంగా వారికి మనోధైర్యాన్ని కల్పించారు. వెంకటేష్ కు రెండు లక్షల చెక్కు అందజేయడంతో కుటుంబ సభ్యులు సిరి సుభాష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శ్రీ నారాయణ రెడ్డి,



మాజీ సర్పంచులు చేన్న గౌడ్,మైపాల్ రెడ్డి,శ్రీను నాయక్,యామిరెడ్డి, సాయగౌడ్, శ్రీనివాస్, కిషన్ నాయక్, మేకలసాయిలు, మాజీ ఎంపీటీసీలు సిద్దిరెడ్డి, శ్రీనివాస్,రాజు,మంగ్యా నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ గారు,యువ నాయకులు సాప ప్రశాంత్,సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్(నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)జూలై 29



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో నగరాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యతనిచ్చిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు. మున్సిపల్,స్మార్ట్ సిటీ, దేవాలయ అభివృద్ధి, సమీకృత మార్కెట్లు, వైకుంఠ దామాలకు నిధులు కేటాయించడం పట్ల సభ ద్వారా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో సమావేశంలో సోమవారం ఆయన ఈ విషయం పై మాట్లాడారు. గతంలో కేటాయించిన నిధులలో 47 శాతం ఖర్చు చేయకుండా ఉన్న స్థితులలో ఈ సారి అదనంగా నిధులు కేటాయించడం చాలా శుభ పరిణామమన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.50కోట్లు, ఖమ్మం మున్సిపల్ కి రూ.30 కోట్లు, వరంగల్ స్మార్ట్ సిటీకి రూ.180కోట్లు, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి రూ.100కోట్లు, సమీకృత మార్కెట్ల అభివృద్ధి కోసం రూ.100కోట్లు, రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం 100కోట్లు, వైకుంఠ దామాలకు రూ.75కోట్లు, పురపాలక సంఘాల రూపకల్పనకు రూ.114కోట్లు కేటాయించినట్లు వివరించారు. ప్రత్యేకంగా హైదరాబాద్ అభివృద్ధి కోసం బడ్జెట్లో 10వేల కోట్లు కేటాయించడం చాలా సంతోషకారమని అన్నారు. గతంలో ప్రజలు ఎదుర్కున్న ఇబ్బందులను ఈ ప్రజా ప్రభుత్వ హయాంలో సరిచేయాల్సిన బాధ్యత ఉందనిమనవి చేశారు. వరంగల్ మహా నగరంలో సగటు మానవుని కలల సౌధమైన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో కారణం చేత చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో చాలా నాళాలు, చెరువులు, కుంటలు మునిగిపోతున్నాయన్నారు. పార్క్ స్థలంలో అన్యక్రాంతం చేసి బీఆరెస్ పార్టీ కార్యాలయం కట్టారని విమర్శించారు.

# పడకేసిన ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పరిపాలన



నేటి ఫోకస్ న్యూస్ ( నారాయణఖేడ్) జులై :29

నారాయణఖేడ్ మండల గ్రామాలలో పారిశుధ్యం మరియు మురికి కాలువల శుభ్రత గత ఆరు మాసాలుగా పరిశుద్ధ కార్మికుల వేతనాలు రాకపోవడంతో విధులకు హాజరు కాక ఎక్కడి ఎక్కడ పనులు అక్కడే చెత్తాచెదారము నిలిచిపోయాయి ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం గ్రామాలకు సందర్శించకపోవడంతో పరిశుభ్రత లోపించింది దీంతో ప్రజలు వ్యాధులకు గురి



అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలను సందర్శించి తగు చర్యలు తీసుకోగలరని గ్రామాల ప్రజలు కోరుతున్నారు